# అమవాస్య సోమవతీ వ్రతము

భూశుద్ధి :

ఇంటిలో ఈశాన్య మూలలో స్థలమును శుద్ధి చేసి, అలికి, బియ్యపు పిండితోగాని, రంగుల చూర్ణములతో గాని, ముగ్గులు పెట్టి, దైవస్థాపన నిమిత్తమై ఒక పీటను వేయాలి. పీట మరీ ఎత్తుగాగాని, మరీ పల్లముగా గానీ ఉండకూడదు. పిదప ఆ పీటకు కూడా చక్కగా పసుపురాసి, కుంకుమతో బొట్టుపెట్టి, వరి పిండి (బియ్యపుపిండి) తో ముగ్గు వేయాలి. సాధారణంగా అష్టదళపద్మాన్నే వేస్తారు. పూజ చేసేవారు తూర్పుముఖంగా కూర్చోవాలి. ఏ దైవాన్ని పూజింజబోతున్నారో ఆ దైవంయొక్క ప్రతిమనుగాని, చిత్రపటమునుగాని ఆ పీటపై ఉంచాలి. ముందుగా పసుపుతో గణపతిని తయారు చేసి (పసుపును షుమారు అంగుళం సైజులో త్రికోణ ఆకృతిలో ముద్దగాచేసి), దానికి కుంకుమ బొట్టు పెట్టి, పిదప ఒక పళ్ళెంలోగాని, క్రొత్త తుండుగుడ్డమీదగాని బియ్యం పోసి దానిపై ఒక తమలపాకునుంచి, అందు పసుపు గణపతినుంచి అగరువత్తులు వెలిగించాలి. ఇపుడు పూజకు కావలసిన వస్తువులను అమర్చుకోవాలి. దీపారాధన నైఋతి దిశలో చేయవలెను.

దీపారాధనకు కావలసిన వస్తువులు - దీపారాధన విధానము :దీపారాధన చేయుటకు కుంది (ప్రమిద) వెండిదిగాని, ఇత్తడిదిగాని, మట్టిదిగాని వాడవచ్చును. కుందిలో 3 అడ్డవత్తులు 1 కుంభ వత్తి (మధ్యలో) వేసి నూనెతో తడుపవలెను. ఇంకొక అడ్డవత్తి నూనెతో తడిపి ఏకహారతిలో (కర్పూర హారతికి వాడే వస్తువు) వేసి ముందుగా ఏకహారతిలో వేసిన వత్తిని అగ్గిపుల్లతో వెలిగించి, వెలిగించిన వత్తితో కుందిలోని 1 అడ్డవత్తి 1 కుంభవత్తి వెలిగించవలెను. తర్వాతచేయి కడుక్కొనినూనె కుందినిండావేసి పిదప ఆ కుందికి మూడు చోట్ల కుంకుమ అలంకారము చేయవలెను. తర్వాత అక్షతలు వేసి దీపారాధనను లక్ష్మీస్వరూపముగా భావించి నమస్కారము చేయవలెను. కుందిలో మిగిలిన రెండు అడ్డవత్తులు పూజా సమయంలో ధూపము చూపిన తరువాత దీపము చూపించుటకు వాడవలెను. దీపారాధనకు నువ్వులనూనెగాని, కొబ్బరినూనెగాని, ఆవునెయ్యిగానివాడవచ్చును.ఈవిధంగాదీపంవెలిగించిఘంటనువాయిస్తూ నమస్కరించి ఈ క్రింది శ్లోకమును చదువుకొనవలెను.

ఘంటానాదము :

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్
కుర్యాద్ఘంటారవం తత్ర దేవతా హ్వాహనలాంఛనమ్

# అమావాస్య సోమవతీ వ్రతము

మనము ఆచమనము చేసినటువంటి పంచపాత్రలోని నీళ్లు దేవుని పూజకు వినియోగించరాదు. పూజకు విడిగా ఒకగ్లాసుగాని, చెంబుగాని తీసుకొని దానిలో శుద్ధ జలమును పోసి ఆ చెంబునకు కలశారాధన చేసి ఆ నీళ్లు మాత్రమే దేవుని పూజకు ఉపయోగించవలెను.

**పూజకు కావలసిన వస్తువులు :** సోమవతీ దేవి (ఏ వ్రతమును (పూజను) ఆచరించుచున్నామో ఆ దేవుని యొక్క బొమ్మ (ప్రతిమ) (తమ శక్తికొలది బంగారముతో నైనను, వెండితోనైనను లేక మట్టితోనైనను తీసుకొనవలెను), లేదా చిత్రపటము, మండపమునకు మామిడి ఆకులు, అరటి మొక్కలు, కొబ్బరికాయలు, పళ్లు, పువ్వులు, పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, అక్షతలు, అగ్గిపెట్టె, అగరువత్తులు, వస్త్ర, యజ్ఞోపవీతములు, తోరములు (తెల్లని దారమునకు పసుపురాసి 9 వరుసలు (పోగులు) వేసి 9 చోట్ల పువ్వులతో కట్టి, ఈ తోరములను నికి పూజచేసి పూజచేసిన వారందరూ తమ కుడిచేతికి ధరిస్తారు.) ప్రత్యేక నివేదన (పిండివంటలు) పిమ్మట యజమానులు (పూజచేసేవారు) ఈ దిగువ కేశవనామాలను స్మరిస్తూ ఆచమనం చేయాలి.

ఈ నామములు మొత్తం 24 కలవు.

1. 'ఓం కేశవాయ స్వాహా' అని చెప్పుకుని చేతిలో నీరు తీసుకొని లోనికి తీసుకోవాలి.
2. 'ఓం నారాయణాయ స్వాహా' అనుకుని ఒకసారి
3. 'ఓం మాధవాయ స్వాహా' అనుకుని ఒకసారి జలమును పుచ్చుకోవలెను. తరువాత
4. 'ఓం గోవిందాయ నమః' అని చేతులు కడుగుకోవాలి.
5. 'విష్ణవే నమః' అనుకుంటూ నీళ్ళు త్రాగి, మధ్య వ్రేలు, బొటనవ్రేళ్లతో కళ్లు తుడుచుకోవాలి.
6. 'ఓం మధుసూదనాయ నమః' అని పై పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.
7. 'ఓం త్రివిక్రమాయ నమః' క్రింది పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

8,9. 'ఓం వామనాయ నమః' 'ఓం శ్రీధరాయ నమః' ఈ రెండు నామాలు స్మరిస్తూ తలపై కొంచెం నీళ్లు చల్లుకోవాలి.

10. ఓం హృషీకేశాయ నమః ఎడమ చేతితో నీళ్లు చల్లాలి.
11. ఓం పద్మనాభాయ నమః పాదాలపై ఒక్కొక్క చుక్క నీరు చల్లుకోవాలి.
12. ఓం దామోదరాయ నమః శిరస్సుపై జలమును ప్రోక్షించుకోవలెను.

13. ఓం సంకర్షణాయ నమః చేతివ్రేళ్లు గిన్నెలా వుంచి గడ్డము తుడుచుకోవలెను.

14. ఓం వాసుదేవాయ నమః వ్రేళ్లతో ముక్కును వదులుగా పట్టుకోవలెను.

15,16. ఓం ప్రద్యుమ్నాయ నమః ఓం అనిరుద్ధాయ నమః నేత్రాలు తాకవలెను.

17,18. ఓం పురుషోత్తమాయ నమః ఓం అధోక్షజాయ నమః రెండు చెవులూ తాకవలెను.

19,20. ఓం నారసింహాయ నమః ఓం అచ్యుతాయ నమః బొడ్డును స్పృశించవలెను.

21. ఓం జనార్దనాయ నమః చేతివ్రేళ్లతో వక్షస్థలం, హృదయం తాకవలెను.

22. ఓం ఉపేంద్రాయ నమః చేతి కొనతో శిరస్సు తాకవలెను.

23,24. ఓం హరయే నమః ఓం శ్రీకృష్ణాయ నమః కుడి మూపురమును ఎడమ చేతితో ను, ఎడమ మూపురమును కుడిచేతిఆచమనము చేసిన తరువాత ఆచమనము చేసి, వెంటనే సంకల్పము చెప్పుకోవలెను.ఆచమనము అయిన తరువాత, కొంచెం నీరు చేతిలో పోసుకుని నేలపై చిలకరించుతూ ఈ శ్లోకము పఠించవలెను.

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమిభారకాః
యేతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ప్రాణాయామమ్య :

ఓం భూః - ఓం భువః ఓం సువః - ఓం మహః - ఓం జనః ఓం తపః - ఓగ్ ం సత్యం - ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహీధియోయోనః ప్రచోదయాత్ - ఓం ఆపోజ్యోతిరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం అని సంకల్పము చెప్పుకొనవలెను.

సంకల్పము :

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే ఆద్య బ్రహ్మణః (ఇక్కడ శ్రీ మహావిష్ణో రాజ్ఞయా అని కూడా చెప్పవచ్చు) ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూ ద్వీపే భరతవర్షే భరత ఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (మనకు శ్రీశైలము ప్రధాన క్షేత్రము కావున మనము శ్రీశైలమునకు ఏ దిక్కున ఉన్నామో ఆ దిక్కు చెప్పుకొనవలెను), కృష్ణా గోదావర్యోః మధ్యప్రదేశే (మనం ఏఏ నదులకు మధ్యన ఉన్నామో ఆయా నదుల పేర్లు చెప్పుకొనవలెను), శోభన గృహే (అద్దె ఇల్లు అయినచో వసతిగృహే అనియు, సొంత ఇల్లయినచో స్వగృహే అనియు చెప్పుకొనవలెను), సమస్తదేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్రమానేన .......సంవత్సరే,

# అమావాస్య సోమవతీ వ్రతము

(ఇక్కడ తెలుగు సంవత్సరమను అంటే పూజ చేయునపుడు ఏ సంవత్సరము జరుగుచున్నదో ఆ సంవత్సరము యొక్క పేరును చెప్పుకోవలెను), ........అయనే, (సంవత్సరమునకు రెండు అయనములు-ఉత్తరాయణము, దక్షిణాయనము. జనవరి 15 మకర సంక్రమణం మొదలు జూలై 14 కర్కాటక సంక్రమణం వరకు ఉత్తరాయణము, జూలై 15 కర్కాటక సంక్రమణం నుండి మరల జనవరి 14 పెద్దపండుగ అనగా మకర సంక్రమణం వరకు దక్షిణాయనం. పూజచేయునపుడు ఏ అయనము జరుగుచున్నదో దానిని చెప్పవలెను) ...... ఋతుః, (వసంత, గ్రీష్మ, వర్ష మొ॥ ఋతువులలో పూజ సమయములో జరుగుచున్న ఋతువు పేరు)........మాసే, (చైత్ర, వైశాఖ మొ॥ పన్నెండు మాసములలో పూజ సమయములో జరుగుచున్న మాసం పేరు) .....పక్షే,(నెలకు రెండు పక్షములు పౌర్ణమికి ముందు శుక్లపక్షము, అమావాస్యకు ముందు కృష్ణపక్షములు వీటిలో పూజ జరుగుచున్న సమయమున గల పక్షము పేరు) .....తిథౌ, (ఆరోజు తిథి) ....వాసరే (ఆరోజు ఏ వారమనదీ చెప్పుకొని) శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్ఠాయాం శుభతిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీసోమవతీదేవి ముద్దిశ్య శ్రీసోమవతీదేవి ప్రీత్యర్థం పురుషులైనచో శ్రీమాన్...... గోత్రస్య..... నామధేయః, శ్రీమత్యః, గోత్రస్య, నామధేయస్య అనియు, స్త్రీలైనచో శ్రీమతి, గోత్రవతి, నామధేయవతి,శ్రీమత్యాః, గోత్రవత్యాః, నామధేయవత్యాః అనియు (పూజచేయువారి గోత్రము, నామము చెప్పి) నామధేయస్యః ధర్మపత్నీ సమేతస్య (పురుషులైనచో) మమ సహకుటుంబస్య,క్షేమ స్థైర్య వీర్యవిజయ అభయఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం,ధర్మార్థకామమోక్ష ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం సకలవిధ మనోవాంఛాఫలసిద్ధ్యర్థం,శ్రీ శ్రీసోమవతీదేవి ముద్దిశ్య శ్రీసోమవతీదేవి ప్రీత్యర్థం (ఏ దేవుని పూజించుచున్నామో ఆ దేవునియొక్క పేరు చెప్పుకొని) సంభవద్భిరుపచారైః సంభవతానియమేన సంభవతా ప్రకారేణ యావచ్ఛక్తి (నాకు తోచిన రీతిలో, నాకు తోచిన నియమములతో, నాకు తోచిన విధముగా, భక్తి శ్రద్ధలతో సమర్పించుకొంటున్న పూజ) ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. తదంగ కలశపూజాం కరిష్యే ॥ పిదప కలశారాధనను చేయవలెను.

కలశపూజను గూర్చిన వివరణ :వెండి, రాగి, లేక కంచు గ్లాసులు (లేదా పంచపాత్రలు) రెండింటిలో శుద్ధ జలమును తీసుకొని ఒకదానియందు ఉద్ధరిణిని, రెండవదానియందు అక్షతలు, తమలపాకు, పువ్వు ఉంచుకొనవలెను.

# అమావాస్య సోమవతీ వ్రతము

రెండవపాత్రకు బయట మూడు వైపులా గంధమును వ్రాసి కుంకమను అద్దవలెను. ఇట్లు చేయునపుడుగ్లాసునుగుండ్రముగాత్రిప్పుచూగంధమునుగాని,కుంకుమనుగానిపూయరాదు. గంధమునుఉంగరపువేలితో పూయవలెను.కుంకుమ అక్షతలు వగైరా బొటన, మధ్య, ఉంగరపు వ్రేళ్లను కలిపి సమర్పించవలెను. యజమానులు (ఒక్కరైతే ఒకరు, దంపతులైతే ఇద్దరూను) ఆ కలశాన్ని కుడిచేతితో మూసివుంచి, ఇలా అనుకోవాలి.

ఈ విధముగాకలశమును తయారుచేసి పూజను చేయునపుడు మొదటగా ఈ శ్లోకమును చదువవలెను.

మం॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మమధ్యేమాతృ గణాస్మృతాః ॥
ఋగ్వేదో థ యజుర్వేదస్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

శ్లో॥ గంగైచ యమునేచైవ కృష్ణే, గోదావరి, సరస్వతీ, నర్మదా సింధుకావేర్యౌ జలేస్మిన్ సన్నిధిం కురు ॥

ఇక్కడ ఇలా శ్లోకము ముగిసిన తరువాత ఆయాతు శ్రీసోమవతీదేవి. (ఏ దేవుని పూజైతే చేస్తున్నామో ఆ దేవుని పేరును చెప్పవలెను) పూజార్థం మమ దురితక్షయకారకాః కలశోదకేన ఓం దేవం సంప్రోక్ష్య (కలశమందలి ఉదకమును దేవునిపై చల్లాలి), ఓం ఆత్మానం సంప్రోక్ష్య అని (ఆ నీటిని తనపై చల్లుకోవాలి) ఓం పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య (పూజాద్రవ్యములపై కూడా చల్లాలి) కలశమందలి నీటిని పై మంత్రం చదువుతూ పువ్వుతోగాని, ఆకుతోగానీ చల్లాలి.

మార్జనము :

ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యస్స్మరే త్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ॥

అని పిదప కాసిని అక్షతలు, పసుపు, గణపతిపై వేసి, ఆయనను తాకి నమస్కరించి ప్రాణప్రతిష్ఠాపన చేయవలెను. ప్రాణప్రతిష్ఠ అనగా శ్రీ మహా గణాధిపతయేనమః ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తస్సుముహూర్తోస్తు తథాస్తు. తరువాత ఇలా చదువుతూ విఘ్నేశ్వరునికి నమస్కరించవలెను.

# అమావాస్య సోమవతీ వ్రతము

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే ॥
సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కంధపూర్వజః
షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥

పిదప షోడశోపచార పూజను చేయవలెను. షోడశోపచారములనగా ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కారం, ప్రదక్షిణములు మొదలగునవి.

పిదప షోడశోపచార పూజను చేయవలెను. షోడశోపచారములనగా ధ్యాన, ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కార ప్రదక్షిణములు మొదలగునవి.

**షోడశోపచార పూజా ప్రారంభః**

**ధ్యానం :**

శ్లో॥ దేవ దేవ మహాప్రాజ్ఞ లోకేశ సురపూజిత,
యావత్పూజా సమాప్యేహంతావత్త్వంసన్నిధిర్భవ॥
అతోదేవాఇతిసర్వత్రమంత్రానుషంగతః
శ్రీమదశ్వత్థరాయణ దేవతాభ్యోనమః
ఓం శ్రీసోమవతీదేవి నమః ధ్యాయామి - ధ్యానం సమర్పయామి అనిశ్రీసోమవతీదేవి మనస్సున ధ్యానించి నమస్కరించ వలెను.

**ఆవాహనం :**

శ్లో॥ శరణంమేజగన్నాథా శరణంభక్తవత్సల
వరదోభవహేనాథ శాశ్వతః

# అమవాస్య సోమవతీ వ్రతము

ఓం శ్రీసోమవతీదేవి నమః ఆవాహయామి.

ఆవాహనార్థం అక్షతాం సమర్పయామి.

అనగా మనస్ఫూర్తిగా దేవుని మన ఇంట్లోకి ఆహ్వానించడం. అట్లు మనస్సున స్మరిస్తూ అక్షతలు దేవునిపై వేయవలెను.

ఆసనం:శ్లో॥ఓంనమోవాసుదేవాయసత్యానందచిదాత్మనేరత్నసింహాసనంతుభ్యందాస్యామి స్వీకురుప్రభో॥

ఓం శ్రీసోమవతీదేవి నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. సింహాసనార్థం అక్షతాం సమర్పయామి. దేవుడు కూర్చుండుటకై మంచి బంగరుపీట వేసినట్లు అనుకుంటూ అక్షతలు వేయవలెను.

అర్ఘ్యం :శ్లో॥ పరిత్రాణపరానందపద్మపత్రేక్షణప్రభో
గృహాణర్ఘ్యంమయాదత్తం కృష్ణవిష్ణోజనార్దన॥

ఓం శ్రీసోమవతీదేవి నమః హస్తోః అర్ఘ్యం సమర్పయామి.

దేవుడు చేతులు కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనసున తలుస్తూ, ఉద్ధరిణితో నీరు వేరొక గిన్నెలో వదలవలయును.

పాద్యం :శ్లో॥సింహాసనం గజవాహన సర్వజ్ఞసర్వలక్షణ సంయుత
పాద్యంగృహాణ మద్దత్తంశ్రియో సహ సురోత్తమ ॥

ఓం శ్రీసోమవతీదేవి నమః పాదౌః పాద్యం సమర్పయామి.

దేవుడు కాళ్లు కడుగుకొనుటకు నీరు ఇస్తున్నామని మనసున అనుకుంటూ పువ్వుతో పంచపాత్రలోని నీరు అదే గిన్నెలో ఉద్ధరిణితో వదలవలెను.

ఆచమనీయం :

శ్లో॥ఓం శ్రీసోమవతీదేవి నమః ఆచమనీయం సమర్పయామి.

అంటూ దేవుని ముఖము కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనమున తలుస్తూ పైన చెప్పిన పాత్రలో ఉద్ధరిణితో ఒకమారు నీరు వదలవలెను.

సూచన : అర్ఘ్యం, పాద్యం, ఆచమనం మొదలగు వాటికి ఉద్ధరిణితో నీరు వేరొక పాత్రలో వదలవలెను. అరివేణం (పంచపాత్రకు క్రిందనుంచు పళ్లెము) లో వదలరాదు.

మధుపర్కం :

శ్లో॥ నమోనిత్యాయ శుద్ధాయ యోగధ్యానపరాయణ,
మధుపర్కం గృహాణేదంసర్వలోకైక నాయక॥

# అమవాస్య సోమవతీ వ్రతము

ఓం శ్రీసోమవతీదేవి నమః మధుపర్కం సమర్పయామి అని స్వామివారికి స్నానం చేయుటకు వస్త్రమిచ్చుచున్నామని తలుస్తూ, ఈ మధుపర్కంను ఆయన ప్రతిమకు అద్దవలెను. (ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొన్నదాన్ని మధుపర్కం అంటారు).

పంచామృతస్నానం :

శ్లో॥ సంస్నాపనం కరిష్యామిలక్ష్మీ నారాయణప్రభో,

స్నానేనానేవదేవేశమమపాపస్యపోహతు ॥

ఓం శ్రీసోమవతీదేవి నమః పంచామృత స్నానం సమర్పయామి

అని స్నానమునకు పంచామృతములతో కూడిన నీరు ఇచ్చునట్లు భావించి ఆవునెయ్యి, ఆవుపాలు, ఆవు పెరుగు, తేనె, పంచదార కలిపిన పంచామృతమును స్వామిపై ఉద్ధరిణెతో చల్లవలెను.

శుద్ధోదక స్నానం :

శ్లో॥ గంగోదకం సమానీతంసువర్ణకలశ స్థితం,

స్నాపనార్థం మయానీతంగృహాణపరమేశ్వర ॥

శుద్ధోదక స్నానం సమర్పయామి.

ఓం శ్రీసోమవతీదేవి నమః శుద్ధోదకస్నానం సమర్పయామి.

పంచపాత్రలోని శుద్ధ నీటిని పువ్వుతో దేవునిపై చల్లవలెను.

వస్త్రయుగ్మం :

శ్లో॥ దేవదేవ జగన్నాథనమః శ్రీవత్సధారిణే

వస్త్రయగ్మంప్రదాస్యామి సంగృహాణ జనార్ధన॥

ఓం శ్రీసోమవతీదేవి నమః వస్త్రయుగ్మం సమర్పయామి (యుగ్మమనగా రెండు) అనుచు వస్త్రమును (ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా కుంకుమలో అద్దినచో అది వస్త్రమగును. ఇటువంటివి రెండు చేసుకొనవలెను) స్వామివారి ప్రతిమకు అద్దవలెను.

యజ్ఞోపవీతం :

శ్లో॥ లక్ష్మీశాయ నమస్తేస్తుత్రాహిమాం భవసాగరాత్,

బ్రహ్మసూత్రంచోత్తరీయంగృహాణప్రార్థితోమయా॥

# అమవాస్య సోమవతీ వ్రతము

ఓం శ్రీసోమవతీదేవి నమః ఉపవీతం సమర్పయామి అనగా జందెమును ఇవ్వవలెను. ఇదియును ప్రత్తితో చేయవచ్చును. ప్రత్తిని తీసుకొని పసుపుచేత్తో బొటన వ్రేలు, మధ్య వ్రేలితో మధ్య మధ్య నలుపుతూ పొడవుగా చేసి, కుంకుమ అద్దవలెను. దీనిని పురుష దేవతా పూజకు మాత్రమే సమర్పించవలెను.

గంధం :

శ్లో॥ కర్పూరాగరుకస్తూరీ కుంకుమాన్మిశ్ర చందనం,
తుభ్యందాస్యామిదేవేశ. సంగృహాణనమోస్తుతే॥

ఓం శ్రీసోమవతీదేవి నమః గంధాన్ సమర్పయామి. ముందుగా తీసిపెట్టుకున్న గంధమును కుడిచేతి ఉంగరం వ్రేలుతో స్వామివారి ప్రతిమపై చల్లవలెను.

ఆభరణం :

శ్లో॥ స్వభావ సుందరాంగాయ నానాశక్త్యాశ్రయాయతే ।
భూషణాని విచిత్రాణి కల్పయా మ్యమరార్చిత ॥

ఓం శ్రీసోమవతీదేవి నమః ఆభరణాన్ సమర్పయామి అని స్వామికి మనము చేయించిన ఆభరణములను అలంకరించవలెను. లేనిచో అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి అని అక్షతలు స్వామిపై వేసి ఆభరణాన్ సమర్పయామి అని నమస్కరించవలెను.

అక్షతలు :

శ్లో॥ తండులానార్ద్రకాస్వచ్ఛామహావ్రీహి సముద్భవ
అక్షతానర్పయేత్తుభ్యంసంగృహాణసురేశ్వర॥

ఓం శ్రీసోమవతీదేవి నమః అక్షతాన్ సమర్పయామి. (అక్షతలకు కొద్ది బియ్యమును తడిపి పసుపువేసి కలుపవలెను) అక్షతలు తీసుకొని స్వామివారి ప్రతిమపై చల్లవలెను.

పుష్ప సమర్పణ :

శ్లో॥ మాల్యానిచ సుగంధీని మాలత్యాంచప్రభో
మయాహృతాని పూజార్థం, గృహాణకమలాధిప॥

శ్రీసోమవతీదేవి నమః పుష్పాణి సమర్పయామి. స్వామివారికి పువ్వులతో అలంకారము చేయవలెను. పువ్వులను స్వామిపై వేసి నమస్కరించవలెను.

పిదప అథాంగపూజను చేయవలెను.ఈ క్రింది నామాలను చదువుచు పుష్పములతో గాని, పసుపు కుంకుమలతోగాని స్వామిని పూజించవలెను.

అథాంగపూజా॥

నారాయణాయనమః పాదౌ పూజయామి

కేశవాయనమః గుల్ఫౌ పూజయామి

హరయే నమః జంఘౌ పూజయామి

సకర్షణాయనమః ఊరూ పూజయామి

వరాహాయనమః కటిం పూజయామి

పద్మనాభాయ నమః నాభిం పూజయామి

దామోదరాయనమః ఉదరం పూజయామి

కాలాత్మనేనమః స్తనౌ పూజయామి

రామాయనమః స్కంధౌ పూజయామి

వైకుంఠనాధాయనమః కంఠం పూజాయామి

అనిరుద్ధాయనమః బాహుం పూజయామి

పరమేశ్వరాయనమః హస్తౌ పూజయామి

దేవాదిదేవాయనమః శ్రోత్రే పూజయామి

సర్వవ్యాపినేనమః శిరః పూజయామి

సర్వశ్వరాయనమః సర్వాంగాని పూజయామి.

తరువాత అష్టోత్తర శతనామావాళి పూజ. దీనియందు 108 మంత్రములుండును. ఈ మంత్రములను చదువుచు పుష్పములతోగాని, పసుపు కుంకుమలతోగాని స్వామిని పూజించవలెను.

అమావాస్య సోమవతీ అష్టోత్తరశతనామావళిపిదప అగరువత్తిని వెలిగించి

ధూపం :

శ్లో॥ గగ్గులంఘృత సంయుక్తనాగంధైస్సుసంయుతం,

ధూపంగృహాణకృపయా సుప్రీతో వరదోభవః

ఓం శ్రీసోమవతీదేవి నమః ధూప మాఘ్రాపయామి. ధూపం సమర్పయామి. అంటూ ఎడమచేత్తోగంటవాయిస్తూకుడిచేత్తోఅగరుబత్తినితిప్పుతూపొగను స్వామికి చూపవలెను.

దీపం:

శ్లో॥ జ్ఞానోద్దీపనాయేతి జ్ఞానబుద్ధజప్రదోభవ

వహ్నిదాయోజితం దీపం గృహాణపరయాముదా ॥

# అమావాస్య సోమవతీ వ్రతము

ఓం శ్రీసోమవతీదేవి నమః సాక్షాత్ దీపం దర్శయామి అని మొదట్లో చెప్పిన విధంగా దీపారాధనలో వున్న అదనపు వత్తులలో ఒకదానిని తీసుకొని హారతి వెలిగించే దాంట్లో వేసి వెలిగించి గంట మ్రోగిస్తూ ఆ దీపం స్వామికి చూపుతూ పై శ్లోకమును చదువవలెను.

నైవేద్యం:

శ్లో॥దివ్యాన్నంషడ్రశోపేతంనానాభక్ష్యైశ్చసంయుతం
మయాప్రదత్తం నైవేద్యం సంగృహాణశ్రియాసహః

ఓంశ్రీసోమవతీదేవినైవేద్యంసమర్పయామిఅని ఒక బెల్లం ముక్క, పళ్ళు, కొబ్బరికాయ మొదలగునవి ఒక పళ్లెములోనికి తీసుకొని స్వామివద్దనుంచి దానిపై పువ్వుతో నీళ్లు చల్లుతూ ఎడమచేత్తో గంటవాయిస్తూ 'ఓం భూర్భువ స్సువః ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్, సత్యం త్వ ర్తేన పరిషించామి, (ఋతం త్వా సత్యేతపరిషించామి అని రాత్రి చెప్పవలెను) అమృతమస్తు అమృతో పస్తరణమసి, ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయస్వాహా, ఓం సమానాయ స్వాహ, మధ్యేమధ్యే పానీయం సమర్పయామి అంటూ ఆరుమార్లు చేతితో (చేతిలోని ఉద్ధరిణెతో) స్వామికి నివేదనం చూపించాలి. పిదప ఓం శ్రీసోమవతీదేవినమః నైవేద్యానంతరం 'హస్తౌ ప్రక్షాళయామి'అని ఉద్ధరిణెతో పంచపాత్రలోని నీరు ముందు చెప్పిన అర్ఘ్యపాత్ర (పంచపాత్ర కాకుండా విడిగా చెంబులో పెట్టుకొనే నీళ్ల పాత్ర) లో వదలాలి. తరువాత 'పాదౌప్రక్షాళయామి'అని మరోసారి నీరు అర్ఘ్య పాత్రలో ఉద్ధరిణెతో వదలాలి. పునః శుద్ధాచమనీయం సమర్పయామి అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి తదనంతరం

మధ్యా మధ్యా పానీయం :-

గంగోదకం సమానీతంపానార్థం పరమం శివ
హృషీకేశ నమస్తుభ్యంగృహాణపరయాముదా ॥

తాంబూలం:

శ్లో॥ పూగీఫలైస్సకర్పూరైర్నాగవల్లీ దళైర్యుతం
కర్పూరం చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం.

# అమవాస్య సోమవతీ వ్రతము

ఓం శ్రీసోమవతీదేవి నమః తాంబూలం సమర్పయామి అని చెబుతూ తాంబూలమును (మూడు తమలపాకులు, రెండు పోకచెక్కలు, అరటిపండు వేసి) స్వామివద్ద ఉంచాలి. తాంబూలం వేసుకున్నాక నోరు కడుక్కొనుటకు నీరు ఇస్తున్నామని తలుస్తూ, 'తాంబూల చరవణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి'అంటూ ఉద్ధరిణెతో నీరు అర్ఘ్యపాత్రలో వదలాలి. పిమ్మట కర్పూరం వెలిగించి

**నీరాజనం:**

శ్లో॥ఓం శ్రీసోమవతీదేవి నమః కర్పూర నీరాజనం సమర్పయామి అని కర్పూర బిళ్ళలు హారతి కుందిలో వేసి ముందుగా దీపారాధనకు వెలిగించిన దీపంతో వెలిగించి, మూడుమార్లు త్రిప్పుచూ, చిన్నగా ఘంట వాయించవలెను. అనంతరం మళ్లీ పువ్వుతో నీరుహారతికుందిచివరవదులుతూ'కర్పూరనీరాజనానంతరంశుద్ధాచమనీయం సమర్పయామి'అనిచెప్పినీరాజనంస్వామివారికిచూపించితరువాతఇంటిలోని వారందరూ హారతిని కళ్ళకు అద్దుకోవాలి.తరువాత అక్షతలు, పువ్వులు, చిల్లర డబ్బులు చేతితో పట్టుకొని,

మంత్రపుష్పం :

శ్లో॥ హిరణ్యపాత్రంమహామంత్రేణనీరాజనం
శ్రీమతేసర్వభూతాత్మాం త్రాహిమాం భవసాగరాత్
మధుసూధన దేవేశ గృహాణకుసుమాంజలిం॥

మంత్ర పుష్పం సమర్పయామి.

ఓం శ్రీసోమవతీదేవి నమః యథాశక్తి మంత్రపుష్పం సమర్పయామి అని చెప్పుకొని అక్షతలు, పువ్వులు, చిల్లర స్వామివద్ద ఉంచవలెను. పిమ్మట ఈ దిగువ మంత్రం జపిస్తూ మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి.

ప్రదక్షిణం :

శ్లో॥ ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ,
నమస్తే విఘ్న రాజాయ నమస్తే విఘ్ననాశన ॥
శ్లో॥ ప్రమధగణ దేవేశ ప్రసిద్ధే గణనాయక,
ప్రదక్షిణం కరోమి త్వా మీశపుత్ర నమోస్తుతే ॥
శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥

# అమవాస్య సోమవతీ వ్రతము

ఓం శ్రీసోమవతీదేవి నమఃఆత్మప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి.శ్రీస్వామికి చేతిలో అక్షతలు, పువ్వులు తీసుకొని లేచి నిలబడి మూడు సార్లు ఆత్మప్రదక్షిణ చేసి (అనగా తమలో తాము చుట్టూ తిరిగి) పిమ్మట సాష్టాంగ నమస్కారం చేసి (మగవారు పూర్తిగా పడుకుని తలను నేలకు ఆన్చి, ఆడువారు మోకాళ్లపై పడుకుని కుడికాలు ఎడమకాలుపై వేసి) తరువాత స్వామిపై చేతిలోనున్న అక్షతలు, పువ్వులు చల్లి మరల తమ స్థానమున ఆసీనులై నమస్కరించుచూ

నమస్కారమ్:-

నమస్కరోమ్యహంభక్త్యాసర్వపాపహరావ్యయ,
కురుమే జన్మసఫలంత్వత్పాదాంబుజ వందనాత్॥

ప్రార్థనమ్ :-

లక్ష్మీశసర్వలోకేశ సర్వసంపత్ప్రదోభవ,
గృహాణార్ఘ్యంమయాదత్తం కృపయాపరయాముదా॥
దేవదేవజగన్నాథా సృష్టిసంహారకారక,
శరణ్యంత్వాం ప్రసన్నోస్మిత్రాహిమాం పురుషోత్తమ॥
నిర్విఘ్నోస్మి మహాఘోరే సంసారే దుఃఖసాగరే,
మాముద్ధరహృషీకేశ భోభోభవభయాపహ ॥
యస్య స్మృత్యాచ :- ప్రార్థనా శ్లోకం
అశ్వత్థ నారాయణస్సుప్రీతో వరదో భవతు,
మూలతోబ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే
అగ్రతశ్శివరూపాయ వృక్షరాజాయతేనమః

వయనం :-

అశ్వత్థంప్రతిగృహ్ణాతు అశ్వభోవైదదాతిచ
అశ్వత్థస్తారకోభాభ్యాం అశ్వత్థాయ నమో నమః

పునఃపూజ : ఓంశ్రీసోమవతీదేవి నమః పునఃపూజాంచ కరిష్యే అని చెప్పుకొని, పంచపాత్రలోని నీటినిచేతితో తాకి, అక్షతలు స్వామిపై చల్లుతూ ఈక్రింది మంత్రములు చదువుకొనవలెను.

# అమావాస్య సోమవతీ వ్రతము

**విశేషోపచారములు :**

ఛత్రం ఆచ్ఛాదయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, వాద్యం ఘోషయామి, సమస్త రాజోపచార, శక్త్యోపచార, భక్త్యోపచార పూజాం సమర్పయామి అనుకొని, నమస్కరిస్తూ ఈ క్రింది శ్లోకమును చదువుకొనవలెను.

**పూజాఫల సమర్పణమ్ :**

శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా తపం పూజా క్రియాదిషు
యానసంపూరతాంయాతి సద్యోవందే తమచ్యుతమ్
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వర ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీసోమవదేవిసుప్రీత సుప్రసన్నో వరదో భవతు.ఏతత్ఫలం శ్రీసోమవతీదేవి.ర్పణమస్తు అంటూ అక్షతలు నీటితోపాటు అరవేణంలో వదలవలెను. పిమ్మట 'శ్రీసోమవతీదేవి ప్రసాదం శిరసాగృహ్ణామి'అనుకొని స్వామివద్ద అక్షతలు తీసుకొని తమ తమ తలలపై వేసుకొనవలెను. ఆ పిదప పసుపు గణపతి ఉన్న పళ్లెము నొకసారి పైకి ఎత్తి తిరిగి క్రింద ఉంచి పళ్లెములో ఉన్న పసుపు గణపతిని తీసి దేవుని పీఠముపై నుంచవలెను. దీనిని ఉద్వాసన చెప్పటం అంటారు.

ఓం శ్రీసోమవతీదేవి నమః యధాస్థానం ప్రవేశయామి. శోభనార్థం పునరాగమనాయచ అని ఉద్వాసన పలుకుతారు.

పూజావిధానం సంపూర్ణమ్.

**తీర్థ ప్రాశనమ్ :**

శ్లో॥ అకాల మృత్యుహరణం సర్వవ్యాధి నివారణమ్ ।
సమస్త పాపక్షయకరం శ్రీసోమవతీదేవి పాదోదకం పావనం శుభమ్ ॥

అని తీర్థమును చేతిలో వేసుకొని మూడుమార్లు నోటిలోనికి తీసుకొనవలెను.

**వ్రతకథా ప్రారంభము**

ధర్మస్వభావుడైన 'ధర్మరాజు' అంపశయ్యపై పడుకొనియున్న భీష్మపితామహుని చూచి సాష్టాంగ నమస్కారము (అనగా వ్యక్తి తన మోకాళ్లపై వంగి ఎడమకాలిపై కుడికాలు పెట్టి రెండుచేతులతో నమస్కారము చేయవలెను) చేసి ఇలా అడిగెను.

# అమావాస్య సోమవతీ వ్రతము

దుర్యోధనునియొక్క దురాశ చేత మనకులమంతయూ నశించెను. భూమిని పాలించు రాజులందరూ మరణించిరి. భూమియందు చిన్నవారు, ముసలివారు, వ్యాధి (రోగము)తో బాధపడువారు తప్ప ఇంకెవరూ లేరు. ఈ భారత వంశమున మేము (అనగా పాండవులు) ఐదుగురము మిగిలితిమి. అటువంటి రాజ్యాధికారము కూడా ప్రకాశించదు. సంతానము (బిడ్డలు) యుద్ధములో మరణించుటవలన కొంచెము కూడా సంతోషముకలుగటలేదు.అశ్వద్ధామయొక్క 'అస్త్రము'(ఆయుధము)చేత ఉత్తర గర్భము దగ్ధమైనందున (పోయినందున) బాధకలిగెను. కావున ఏమి చేయవలెను? ఇందువలన సంతానము (బిడ్డలు) ఎక్కువకాలము జీవించుటకు (బ్రతికియుండుటకు) ఏ ఉపాయము ఉన్నదో దానిని తెలుపుము, అనగా కౌరవ, పాండవులకు తాత ఐన భీష్ముడు ఇల చెప్పుచున్నాడు.ధర్మ పుత్రుడా సంతానము చిరకాలము (ఎక్కువకాలము) బ్రతుకగల వ్రతమును ఒకదానిని నీకు చెప్పెదను వినుము. అది అటువంటి వ్రతములలో ఉత్తమమైన వ్రతమును గూర్చి చెప్పెదను వినుము అని ఇలా చెప్పను.

అమావాస్యా సోమవారముతో కూడిన రోజున అశ్వత్థవృక్షమును (రావిచెట్టు) దాని మూలమున ఉన్న విష్ణువును పూజించి, నూటెనిమిది (108) లెక్కగల రత్నములుగాని, బంగారముగాని, పండు మొదలైనవిగాని చేతిలో పట్టుకొని, వృక్షమునకు నూట ఎనిమిది ప్రదక్షిణలుచేయవలెను.ఓ ధర్మజా! ఈ వ్రతము శ్రీమహావిష్ణువుకు చాలా ఇష్టమైనది. మరియు శ్రేష్ఠమైనది. అభిమన్యుని భార్య 'ఉత్తర' ఈ వ్రతము చేతనే తన పుత్రుని (కొడుకుని)బ్రతికించుకున్నది. గుణవంతుడైన, ముల్లోకములలో (ఖ్యాతి) పేరు పొందగల కుమారుని కన్నది. అని చెప్పిన భీష్ముని మాట విని ధర్మరాజు ఇలా చెప్పుచున్నాడు.

ఓ పితామహా వ్రతములలో గొప్పదైన ఆ వ్రతమును గూర్చి నాకువివరముగా తెలియ చెప్పుము. ఆ వ్రతమును ఈ భూలోకమున ఎవరు చేసిరి.ఇలా అడిగిన ధర్మరాజుతో భీష్ముడుఈవిధముగా చెప్పుచున్నాడు.అంతటనూ పేరు పొందిన కాంచి అను పట్టణము ఒకటి ఉండెను. ఆ పురములోని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర ఈ నాలుగు జాతుల వారు తమతమ ధర్మములను చక్కగా ఆచరించు చుండిరి. ఆ నగరము ఇంద్రుని అమరావతి నగరం వలె ప్రకాశించుచుండెను.ఆ పట్టణమందు రత్నసేనుడు అనురాజు కలడు. అతను రాజ్యపాలనము చేయుచుండగా దేవతలు, ప్రజలుసంతోషించిర. ఈతి బాధలు లేకుండెను.ఇలా ఉండగా ఆనగరంలో దేవస్వామి అనిపేరు పొందిన ఒక బ్రాహ్మణుడు ఉండెను. ఆయన భార్య 'రూపవతి' ధనవతి అని పేరు కలిగినది.

# అమవాస్య సోమవతీ వ్రతము

ఆమెలక్ష్మివలెప్రకాశించుచుండెను.ఆమెకు ఏడుగురు కొడుకులు, అందమైన కుమార్తెను కనెను.ఇలాతనకొడుకులు,కొడళ్ళు,మనుమలుమనుమరాండ్రతోసంతోషించుచుండెను. ఇలా ఉండగా ఒకనాడు ఒక బ్రాహ్మణుడు 'భిక్ష' (అనగా తినుటకు కావలసిన ఆహారమును ప్రతి ఇంటి ముందు నిలుచుని అడుగుట) కొరకు వచ్చెను. అతనిని చూచి, దేవస్వామి యొక్క కొడళ్ళు ఏడుగురును, ప్రేమతో అతనికి వారుప్రత్యేకించి 'భిక్ష'ను తెచ్చి వేసిరి. ఆ బ్రాహ్మణుడు సంతోషించి, మీకు సుమంగళీత్వము (అనగా భర్త చనిపోకుండా కాపాడబడునది) మంచి సంతానము (అనగా మంచి బిడ్డలు) కలుగును అని దీవించెను. ఆ తరువాత 'ధనవతి' తన కూతురైన 'గుణవతి'ని పిలిచి ఓ అమ్మాయి నీవు ఈ విప్రునికి (అనగా బ్రాహ్మణునికి) 'భిక్షను పెట్టుము అనగా ఆమె అట్లు చేసెను. అప్పుడు ఆ విప్రుడు ఓ శుచి కల దానా (అనగా శుభ్రమైన దానా) నీవు ధర్మవతివి కమ్ము అనెను. అది విని ఆ 'గుణవతి' తల్లి దగ్గరకు పోయి ఆ బ్రాహ్మణుడు ఆశీర్వదించిన విదము తెలిపెను. అదివిని ఆ 'ధనవతి' కూతురును తీసుకుని మరల ఆ బ్రాహ్మణుని వద్దకు పోయి తన కూతురు చేత నమస్కారము చేయింపగా ఆ బ్రాహ్మణుడు ఇంతకు ముందు ఆశీర్వదించినట్లు ఆశీర్వదించెను. అది విని 'ధనవతి' బాధచెంది విప్రునితో (అనగా బ్రాహ్మణునితో) ఇట్లన్నది. ఓ బ్రాహ్మణ శ్రేష్ఠా నియమ యుక్తులైన (నియమములు ఆచరించిన)నా కోడళ్ళకు మాత్రము 'సౌమంగల్యకరము' కలుగునుగాక అని ఆశీర్వదిచి, నాకూతురు నమస్కరించినపుడు ధర్మవతి, దీర్ఘాయువు అనగా నూరు సంవత్సరములు జీవించుదానవు కమ్ము అని భౌధముగా ఆశీర్వదించితివి ఎందుకు? అని అడుగగా ఆ బ్రాహ్మణుడు! ఓ ధనవతీ నీవు పుణ్యవతివి, కీర్తికలదానవు కావున నీ కుమార్తె గూర్చి చెప్పెదను వినుము. ఈమె సప్తపదీ మధ్యమందు వైధవ్యము చెందగలదు. కావున ఉత్తమమును, నాశనము కానిదిఐన ధర్మమును ఎక్కువగా చేయవలయును. కావున ఇలా ఆశీర్వదించితిని అని బ్రాహ్మణుడు పలుకగా ఆ ధనవతి బాధచెందిన హృదయముతో అతనికి నమస్కరించి, దీనిని పొగొట్టుకొనుటకు ఏదైన ఉపాయముఉన్నచోచెప్పుమనగాఆబ్రాహ్మణుడుఓ'ధనవతీ'ఈమె వివాహసమయమున సోమ అనునది వచ్చి, ఈమె వైధవ్యమును పొగొట్టునుగాక అనిన విని, ధనవతి ఇలా అడుగుచున్నది. ఓ బ్రాహ్మణశ్రేష్ఠా ఈ సోమ అను ఆమె ఎవరు? ఆమె జాతి ఏమి? ఎక్కడనుండి వచ్చినది. దానినంత వివరించమనగా ఆ బ్రాహ్మణుడు చెప్పుచున్నాడు.

# అమవాస్య సోమవతీ వ్రతము

ఓ 'ధనవతి' దేశమందు సోమ అను పేరుగల చాకలి ఆమె ఒకతెఉన్నది. ఆమె నీ ఇంటికి వచ్చినచో నీకూతురు వైధవ్యము పోవును. అని చెప్పి ఆ బ్రాహ్మణుడు వెళ్ళిపోయెను. ఆతరువాతధనవతితన కొడుకులనుపిలిచి,ఈకథ చెప్పను. ఓ పుత్రులారా, మీ చెల్లెలుకు ఒక బ్రాహ్మణుడు సప్తపదీ మధ్యమున వైధవ్యము ప్రాప్తించును అనగా కలుగును అని చెప్పినాడు సింహళదేశమున ఉన్నఒకచాకలిఆమెనుతెచ్చినచోవైధవ్యముతొలగిపోవును అని చెప్పినాడు. కావున మీరు సింహళదేశమునకు పోవలయును అనగా కొడుకుల ఇలా పలికిరి.ఓ తల్లి తండ్రులారా కుమార్తె యందు ఉన్న ప్రేమతో ఏడు ఆమడల దూరమున ఉన్న సింహళదేశమునకు మమ్ము పొమ్మనుచున్నారు. దేశము విడిచి మేము వెళ్లము అని పలికిరి. సోమా సముద్రము యొక్క మధ్యన ఉన్నది. అది దాటుట కష్టము కనుక మేము పోలేము అని పలుకగా.వారి తండ్రి ఐన 'దేవస్వామి' తన ఏడుగురు కొడుకులతో తాను కూడా సింహళదేమునకు వెళ్ళి పుత్రిక యొక్క వైధవ్యము పోవుటకు సోమయను ఆమెను తెచ్చెదను అని కొడుకులతో పలుకగా అదివిని శివస్వమి అనుచిన్న కొడుకు తండ్రితో ఓ తండ్రీ మీరు అలాచెప్పుటవలన మాకు మంచి కలుగదు.సింహళదేశమునకు నేను పోయెదను. అని వెంటనే లేచి తన 'సోదరి' (అక్కలేక చెల్లెలు) ను తీసుకుని ప్రయాణమయ్యెను.కొన్ని రోజులకుసముద్రతీరము చేరిఅక్కడవిశాలమైన ఒక మఱ్ఱిచెట్టు (వటవృక్షము) నీడన కూర్చుని ఉండగా ఆ చెట్టు యందు ఉన్న ఒక (గృధ్రరాజము) గ్రద్దపక్షి వేరు చోటినుండి తెచ్చిన మెతని మాంసముచేత తనపిల్లలను కాపాడుచుండెను. ఇది చూచి ఆ బ్రాహ్మణ కుమారుడైన శివస్వామి వేరే కొంతమాంసము తెచ్చి ఆగ్రద్ద పిల్లలకు వేయగా అవి దానిని ముట్టుకొనలేదు. వెంటనే ఆ గ్రద్ద చూచి, దాని పిల్లలతో ఎందుకు తినలేదని అడిగిన అవి ఇట్లు పలికెను. ఓ తండ్రీ ఈ చెట్టు క్రింద ఒక బ్రాహ్మణుడు నిరాహారుడై (భోజనము చేయనివాడై) ఉండగా మేము ఎట్లు చేయుదము అనగా ఆ పక్షిరాజు దయ కల్గినవాడై వారి దగ్గరకు వచ్చి. మీకోరికను తెలసుకుంటిని, మిమ్మలను రేపటి ఉదయమున 'సింహళద్వీపము' చేరునట్లు సముద్రము దాటించెదను అని చెప్పి, మరల తన బిడ్డలకు భోజనము పెట్టి మరునాడు తెల్లవారు ఝూమున ఆ పక్షిరాజువారిని సముద్రము దాటించి, ఆ సముద్ర మధ్యమున ఉండు సింహళ ద్వీపమునందు సోమా ఇంటి తలుపులు చూపగా వారు ఆ రోజునుండి ఆ ఇంటిని ఊడ్చి, అలికి (అనగా ఆవుపేడ,బర్రెపేడ ఈ రెండింటిలో ఏదో దాని చేతనైననూ పూర్వము ఇల్లు శుభ్రము చేసేవారు) ఇలా చేసి,

# అమవాస్య సోమవతీ వ్రతము

ఒకసంవత్సరము వారు అక్కడ అలా గడిపారు. ఇలా ఉండగా (రజకి) చాకలి ఐన సోమ అను నది ఇంటినుండి బయటకు వచ్చి చక్కగా ముగ్గులచే అలంకరింపబడిన దానిని చూచి ఆశ్చర్యము చెంది ఇలా ముగ్గులు అందముగా వేసినవారు ఎవ్వరో అని ఆలోచించుచుండగా ఆ విప్రకన్య (అనగా బ్రాహ్మణ కన్య) కనిపించెను. తన అన్నతో కూడ వెలగుచున్న ఈ కన్యను చూచి, దేవతామూర్తుల వలె వెలుగుచున్న మీరెవరు? ఈ దేశమునకు ఏల వచ్చితిరి? తుచ్ఛమైన జాతిగల (అంటే నీచ జాతిగల) నాకు మంచి చరిత్ర కల మంచి జాతియందు పుట్టినమీరు సేవ చేయుటకు కారణమేమి? అని అడిగిన ఆ శివస్వామి ఇట్లు చెప్పును.

'గుణవతి' అని పిలువబడే ఈ కన్యకు సప్తపదీ మధ్యమున 'వైధవ్యము కలుగునని ఒక బ్రాహ్మణుడు పలుకగా అది విని, ఆ బ్రాహ్మణుని అది తొలగుట ఎట్లు అని అడుగగా ఆతడు సింహళద్వీపమునకల 'సోమ' అను చాకలి దగ్గర ఉండుట చేత ఈ 'దుష్టదశ' తొలగును అని చెప్పగా, విని ఈమెను తీసుకొని నీ దగ్గరకు వచ్చితిని అని చెప్పెను. అదివిని సోమయిక మీరు దాస్యము (సేవ) చేయుట మానుము అనెను. మీఆజ్ఞచే 'వైధవ్య' నివృత్తికై వచ్చెదనని తన 'కోడళ్లను' పిలిచి, నేను పొరుగుదేశము వెళ్ళుచుంటిని మీరు నేను వచ్చువరకు ఈ ప్రదేశమందు ఎవ్వరైన చనిపోయినచో వారి వద్దనే ఉండి బాధ చెందక వారిని కాపాడుము అనగా విని అట్లే చేసెదము అనిరి.

ఆ తరువాత ఆ 'సోమ' బ్రాహ్మణుని, ఆతని చెల్లెలిని ఆకాశమార్గమున సముద్రము దాటించి, అనేక దారులు దాటి నిముషములోనే ఆమె మహిమచే కాంచిపురమున ఉండగా ఆ దేవస్వామి ఇంటిలో ధనవతి తన కూతురు వైధవ్యము మాన్పుటకై వచ్చిన సోమను చూచి, అతిప్రేమతో ఉపచారములు చేసెను.

అది ఇలా ఉండగా, శివస్వామి తన చెల్లెలికి తగిన వరుని తెచ్చుటకై వేరే దేశము పోయి ఉజ్జయిని నగరములో చేరి, అక్కడ ఉన్నదేవశర్మ కొడుకైన రుద్ర శర్మ అను పేరుగల ఒక వరుని తీసుకొని వచ్చి, అతనికి పదివేల వరహాలు ధనమును ఇచ్చెను. తరువాత దేవస్వామి మంచి నక్షత్రము కల మంచి ముహూర్తమును సోమా సహాయముచే కన్యాదానము చేయగా హోమాదులు చేయుచుండ (యజ్ఞము చేయుచుండ) సప్తపది మధ్యమున దేవశర్మ ఉన్నవాడు ఉన్నట్లే మరణించెను.

# అమవాస్య సోమవతీ వ్రతము

ఆ సమయమున చుట్టములు అక్కడ చూచి గట్టిగ ఏడ్చుచుండగా, అందరూ చూచుచుండగా ఆ సోమవ్రత ప్రభావముచే మరణం నశింపచేయునట్టి ఈ వ్రత పుణ్యము సంకల్పముతో సహాగుణవతి కి ఇవ్వగా దేవశర్మ దాని మహిమచే నిద్రనుండి లేచుచున్నవానివలె లేచుట చూచెను. సోమ వివాహమును జరిపించి, తన దేశమునకు వెళ్ళుటకు సిద్ధమయి ఆ వ్రతమును ఆమెకు ఉపదేశించెను. వారిచేత ఆజ్ఞను పొంది తిరిగి తన దేశమునకు వెడలెను.

అశేషంహరయేశోకం వృక్షరాజ నమోస్తుతే॥
అశ్వత్థేవోనిషధనం వర్ణేవోవసతః కృతా।
గోభాజ ఇభిజలాసధయత్సనవధుపూరుషం॥
మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే।
అగ్రతశ్శివరూపాయ వృక్షరాజాయతే నమః
యానికానిచ పాపాని బ్రహ్మహత్యాసమానిచ।
తాని సర్వాణి నశ్యంతు ప్రదక్షిణ పదే పదే॥

అను ఈ మంత్రములను చదువుచూ ముత్యములు, బంగారము, వెండి, వజ్రము మొ॥తొమ్మిది రకముల మణుల చేతను, భక్ష్యపూర్ణములైన (అనగా భోజనము చేయు పాత్రలు అంటె పళ్ళెములు) పాత్రలు చేతియందు ఉంచుకొని, నూట ఎనిమిది ప్రదక్షిణములు అశ్వత్థ వృక్షము దగ్గర ఉంచిన ఈ వస్తువులు గురువుకు ఇచ్చి సోమ ప్రీతి కొరకు ముత్తైదువులను పూజించి బ్రాహ్మణులను పాయసము మొదలగు పిండి వంట పదార్థములచే బ్రాహ్మణులను తృప్తి పరచి ఆ తరువాత మౌనముగా (అనగా ఏమీ మాట్లాడక) తాను తినవలెను. ఓ ధర్మరాజా! ఈ ఉత్తమమైన వ్రతమును నీవు కూడా నీ భార్యయైన ద్రౌపది చేత చేయించినచో, వారి బిడ్డలు దీర్ఘాయులై ఉందురు అన్న భీష్మునితో ధర్మరాజు ఇలా పలుకుతున్నాడు.ఓ పితామహా! బంగారు ఆభరణములు మొ॥వి లేని స్త్రీలకు ఈ వ్రత ఫలమును సంపూర్ణముగ ఎలా లభించును అనిన విని భీష్ముడు ఇలా అంటున్నాడు. ఓ పాండునందనా! పూవులు, పండ్లు, పాయసాన్నముల ద్వారా ప్రదక్షిణము చేసినచో వారికి దరిద్రము అంతా నశించి పూర్ణ (మొత్తము) ఫలమును పొందుదురు. ఇలా వ్రతమును స్త్రీలందరూ ఆచరింపవచ్చును. దేవదేవుడైన శ్రీమహావిష్ణువుకు ఇష్టమైన ఈ వ్రతమును ఏ 'స్త్రీ'తన భర్త, బిడ్డల కొరకు ఈ వ్రతమును ఆచరించునో (చేయునో) ఆమె కోరికలు అన్నియు నెరవేరును.

# అమవాస్య సోమవతీ వ్రతము

దీనికి ఉద్యాపన విధము కూడా ఉన్నది. ఇది చేయనివారికి వ్రతము సంపూర్ణము కాదు. అష్టదళపద్మము ఏర్పరచి దానియందు పన్నెండు కలశములను ఉంచి, శక్తికి మించకుండా బంగారముచేత అశ్వత్థ (రావిచెట్టు) వృక్షమును దాని అడుగున నాలుగు చేతులతో కూడిన లక్ష్మీ నారాయణల బొమ్మను, బ్రహ్మ శివుడు మొ॥ దేవతా మూర్తులను, ప్రత్యేకముగా చేయించి అందు శ్రీమహావిష్ణువు మొదలైన దేవతలను ఆవాహనము, మొ॥న షోడశోపచార పూజించి వారి వైభవము కొలది ధూప దీప నైవేద్యములు ఇచ్చి, రాత్రి పురాణము చదువుచూ జాగరణము చేసి, మరునాడు ఉదయమున (ప్రొద్దున్న) అశ్వత్థ (రావిచెట్టు) ఆకులచేతను, పాయసము చేతనైననూ, ప్రణవమంత్రము అనగా ఓంకార చేతనైనను, విష్ణువుయొక్క అష్టాక్షరి మంత్రము చేతనైనను, శివపంచాక్షరమంత్రముచేతనైననూ, హోమకుండము (అనగా యజ్ఞము చేయుటకు వీలైన మండపము) ఏర్పరచి (దీనిని ఇటుకలతో నాలుగువైపులా కట్టి అమర్చుతారు) త్రిమూర్తి స్వరూపుడైన అశ్వత్థుని కడకు బ్రహ్మ విష్ణుమహేశ్వరుల మూర్తి స్వరూపమైన అశ్వత్థ వృక్షము కొరకు పూర్ణాహుతి గావించి, (అనగా యజ్ఞకుండములో వేయు సదార్థములు వేసి) తరువాత గోవులు గురువుకు ఇచ్చి, బ్రహ్మపూజ చేసి, బ్రహ్మవిష్ణువుల (ద్వాదశ) పన్నెండు కలశములను బ్రాహ్మణులకు ఇయ్యవలెను. ఇలా కలశ దానములు చేసి, పాయసము, పిండివంటలచే బ్రాహ్మణులను తృప్తి పరచి వస్త్రములు, దక్షిణ (అనగా తమ శక్తి కొలది పైసలు) ఇచ్చి సాష్టాంగనమస్కారముఅనగా (వ్యక్తి తాను ఎడమకాలిపై కుడి కాలుపెట్టి వంగి రెండు చేతులతో నమస్కారము చేయుట) ఇలా చేసి, వారి ఆశీర్వాదం పొంది తరువాత తాను 'భోజనం' చేయవలయును. ఇలా పన్నెండు సంవత్సరములలో ఎప్పుడైన ఉద్యాపనము చేసినచో ఈ వ్రతము యొక్క ఫలము సంపూర్ణముగ లభించును. అని 'భీష్ముడు' చెప్పగా విని 'ధర్మరాజు' ఉత్తర మొ॥ వారిచే చేయించినందువలన ఉత్తర కొడుకైన అభిమన్యుడు మొ॥వారు అభివృద్ధి చెంది విలసిల్లెను.

ఇది భవిష్యోత్తర పురాణములోని సోమవారవ్రతము.